RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 136 శుక్రవారం, మార్చి 14 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

## స్పీకర్ ను బెదిరించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడారు: శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి13:గవర్నర్ ప్రసంగానికి సంబంధం లేనివి మాట్లాడితేనే మా సభ్యులు స్పందించారని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్పీకర్ ను బెదిరించేలా మాట్లాడిన వ్యాఖ్యలు ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డికి శ్రీధర్ బాబు రీకౌంటర్ ఇచ్చారు. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. పదేళ్లలో వాళ్లేం చేశారు.ఏడాదిలో తామేం చేశామో.. చెప్పే ప్రయత్నం చేశామని తెలియజేశారు. 14 నెలల్లో అనేక సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టామని పేర్కొ న్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం చేయలేదో ప్రజలకు చెప్పామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

☛సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం☛బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం



వివరాలు 2లో

## 15 నుంచి ఒంటిపూట బడులు



/హైదరాబాద్,మార్చి13: తెలంగాణ లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశిం చింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశా లకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని వివరాలు 2లో

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్



/హైదరాబాద్,మార్చి13: తెలంగాణ లో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి వివరాలు 2లో

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

☛కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం☛వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు☛రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



/హైదరాబాద్,మార్చి13:పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో వివరాలు 2లో

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

☛మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ



/హైదరాబాద్,మార్చి13: జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకం గా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్న ట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరిం చాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు.




వివరాలు 2లో

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

- జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
- సమావేవాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్





/హైదరాబాద్,మార్చి 13: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. వివరాలు 2లో

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

వివరాలు 2లో

న్యూఢిల్లీ,మార్చి13: కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఎసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకె నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు.



- 22న జెఎసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం
- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్

# విద్యార్థుల ప్రతిభకు సన్మానం





**మనప్రజా ప్రతినిధి//శ్రీకాళహస్తి :**విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి జాతీయ సైన్స్ వారోత్సవాల్లో మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశంపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన తలపా దామోదరం రెడ్డి తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం, కుమారస్వామి తిప్ప నందు గల మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు చదువుతున్నటువంటి విద్యార్థులు విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీకాళహస్తి నుంచి ఎస్.కె అబ్దుల్ ఘని అను విద్యార్థి రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంకు సాధించడం, అదేవిధంగా జిల్లాస్థాయి సైన్స్ వారోత్సవాల్లో భాగంగా మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశం పై వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన షేక్ హూస్నా వారిని దుశ్యాలువాతో, విద్యాసామాగ్రి అందించి ఘనంగా సన్మానించి రానున్న రోజుల్లో చదువులో బాగా రానించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ ఇన్చార్జ్ ఎస్.కె అన్సర్ హుస్సేన్, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా,కెకెసి నియోజకవర్గ అధ్యక్షులు ఫక్రుద్దీన్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ యువజన అధ్యక్షులు ఎస్.కె సలీం, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె జిలాని, మునిరాజా తదితరులు పాల్గొన్నారు

# జీతాలలో కోత పెట్టడం అన్యాయం : ఔట్సోర్సింగ్ ఉద్యోగులు



**చేబ్రోలు,మార్చి 13 (ప్రజా ప్రతినిధి) :** ఉద్యోగుల, జీతాలలో కోత పెట్టడం అన్యాయమని ఒప్పందం మేరకు జీతాలు చెల్లించాలని హెచ్ఆర్ టి ఎస్ మరియు క్విజ్ సొల్యూషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గుంటూరు జిల్లా,నారాకోడూరు గ్రామం ఆదాని గ్రూపు విద్యుత్ మీటర్ల గోదాము వద్ద బుధవారం పోరుబాట పట్టారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో కమర్షియల్ విద్యుత్ మీటర్ల బిగింపు పనులు సింహభాగం పూర్తి కావడంతో ఉద్యోగులను తొలగించే కుట్రలో భాగంగా యాజమాన్యం ఉద్యోగుల జీతాలలో కోత పెడుతుందని ఆరోపించారు.ఉద్యోగుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి సరైనది కాదని ధ్వజమెత్తారు.కమిషన్లకు కక్కుర్తి పడి ఉద్యోగాలకు రిక్రూట్మెంట్ చేసుకున్న వారితో కాకుండా కాంట్రాక్ట్ వారి చేతిలో ఉద్యోగులను పెట్టారని అదేంటని ప్రశ్నిస్తే వారితోనే విధులు నిర్వహిస్తామని ఉద్యోగాలలో ఇష్టం ఉంటే ఉండండి లేక పోతే పొండి అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేరు ఉన్న కంపెనీలో ఉద్యోగానికి భద్రత ఉంటుందని కుటుంబాన్ని పోషించవచ్చని ఎంతో ఆశగా వచ్చిన తమకు నిరాశ ఎదురైందని గోడు వెల్లబోసుకున్నారు. జీతాలను ఒప్పందం మేరకు సకాలంలో కోత లేకుండా చెల్లించకుంటే ఉద్యమ బాట పడతామని స్పష్టం చేశారు.

# హెూలీ వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్



**మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి 13:**హెూలీ పండుగను ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్ ప్రకటన విడుదల చేశారు. హెూలీ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పండ౦గను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో 100నంబర్కు కాల్ చేయాలనిసూచించారు.

# స్వయం పరిపాలన దినోత్సవం






**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున స్వయం స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ ఒక్కరోజు విద్యార్థులు కనబరిచిన తీరును ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు వారిని అభినందించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు రకాల ప్రశ్నలు అడిగి చక్కగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కడవేరుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైతిక విలువలు పెంపందుతాయని అని అన్నారు. అంతేగాక విద్యతోపాటు సమాజంలో ఏ విధంగా జీవించాలన్న విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థిని విద్యార్థులు స్వయంగా తెలుసుకుని వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అన్ని వృత్తులకలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి తల్లి లాంటిదని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి.ఐల్ రెడ్డి, ఇ. ఆంజనేయులు,కే.విజయ్ కుమార్,ఆర్. సంధ్యారాణి, ఈరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, కత్తుల అండాలు, గర్నపల్లి ఉపేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృ మూర్తి మృతి







**మనప్రజాప్రతినిధి//మద్దూరు:**మద్దూరు మండల కేంద్రంలోని నరసాయపల్లి గ్రామంలో ఈరోజు చేర్యాల మాజీ ఎమ్మెల్యే జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి మరణించగా ఆమె భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్, చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి,పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి,ముస్త్యాల యాదగిరి, మంచాల చిరంజీవిలు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పతనం తప్పదు

**మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 13 మార్చ్ :**ఇల్లంతకుంట మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు యూరియా బస్తాలు దొరకడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి కుట్ర రాజకీయాల కారణంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లివ్వకుండా యాసంగి సీజన్ లో పంటలు ఎండబెడుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేష్టల వల్ల కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో మునిగిపోతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక గాలిమాటలు మాట్లాడుతున్నారని అన్నారు.తెలంగాణ లో ఇప్పుడు ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పతనం తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి.సాదుల్,కూస నరేష్,కూనబోయిన రఘు, దోంతుల శంకర్ పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ





**మన ప్రజాప్రతినిధి// తిరుమలగిరి:** తాటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ గారి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ టెన్త్ క్లాస్ పిల్లలకు పరీక్షలకు అవసరమైన వస్తువులు ఫ్యాడులు పెన్సిల్స్ పెన్నులు కంపాకుసులు వారు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ఎంతో చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి అభివృద్ధితో ఉండాలని అన్నారు పిల్లలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులు అందజేస్తామన్నారు కార్యక్రమంలో బేతు ప్రవీణ్ పులిమామిడి అంజి బీసు శ్రీకాంత్ కొడిదల రాజు జోగు సుమన్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు

**డాక్టర్.జిల్లెల.ఆదిత్య రెడ్డి**



**వనపర్తి జిల్లా మన ప్రజా ప్రతినిధి:**వనపర్తి నియోజకవర్గంలో,కొన్ని సంవత్సరాల క్రితం పేద ప్రజల కు ఉచితంగా వైద్య సేవలు అందించిన ప్రముఖ డాక్టర్.జిల్లెల. మాధవ రెడ్డి జ్ఞాపకార్థం గోపాల్ పేట్, రేవల్లి మండలాల గ్రామ ప్రజలు ఆదివారం 16వ తేదీ న గోపాల్ పేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగును. ఉచిత వైద్య శిబిరంలో చెవి ముక్కు సంబంధిత చికిత్స, కంటి వైద్య పరీక్షలు, జనరల్ సర్జరీ, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, పీడో యాట్రిక్స్, చర్మ వ్యాధుల సంబంధిత చికిత్స, కీళ్ల నొప్పులు మొదలగు రోగాలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుంది. కావున గోపాల్ పేట్, రేవల్లి మండలాల్లో ఉన్న గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్నిసద్వినియోగం చేసుకోవాల్సిందిగా డాక్టర్.జిల్లెల.ఆదిత్యారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం లో యంఆర్ పిఎస్ నిరాహార దీక్ష



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 13:**ఖమ్మం జిల్లా, సత్తుపల్లి పట్టణం నందు పద్మ శ్రీ మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు యంఆర్ పిఎస్ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు.
ఈ కార్యక్రమం లో యంఆర్ పిఎస్ నాయకులు మాట్లాడుతూ యస్సీ వర్గీకరణ చట్ట భద్దత అయ్యేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 తో పాటు ఎ ఒక్క ఉద్యోగ నియామకం కూడా భర్తీ చేయకూడదని అలాగే ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి ఉద్యోగాలలో మాదిగ లకు మిగిలిన కులాలకు జనాభా ప్రకారం వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు అశోక్ మాదిగ మరియు జిల్లా యంఆర్ పిఎస్ నాయకులు గోల్లమూడి శ్రీనివాస్ మాదిగ, తిరుమల దాస్ మాదిగ, ముత్తా రావు మాదిగ,లక్ష్మణ్ మాదిగ, రాంబాబు మాదిగ, మారేష్ మాదిగ,రవి మాదిగ,మేరీ మాదిగ మొదలైనవారు ఈ దీక్ష లో పాల్గొన్నారు.ం

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:** తాటిపాముల గ్రామానికి చెందిన బందెల శ్రీకాంత్ కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడం జరిగింది తెలుసుకున్న గ్రామానికి చెందిన కోలా రమేష్ గౌడ్ లిమన స్థానిక ఎమ్మెల్యే మందుల సామెలు గారి దృష్టికి తీసుకవెళ్ళడం జరిగింది... వారు వెంటనే స్పంధించి సీఎం రిలీఫ్ ఫండ్ ను 43,500వేల రూపాయల చెక్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ చెక్ ని ఈ రోజు స్థానిక గ్రామ నాయకులు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబానికి అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాయిని కృష్ణ బిసు బయన్న పెద్ది రామకృష్ణ పులిమామిడి అంజి తదితరులు పాల్గొన్నారు

## పద కవిత పితామహుడికి ఘన నివాళి



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):** తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య ప్రాజెక్టు ఆస్థాన గాయకుడు ప్రముఖ సంగీత విధ్వంసుడు స్వర్గీయ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల నేరేడుచర్ల అన్నమయ్య బావ వాహినిలు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళు లర్పించారు. అన్నమయ్య భావవాహిని నేరేడుచర్ల గాయకులు బట్టు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ సంగీతం, అన్నమయ్య సంకీర్తనలు సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కొనతం సత్యనారాయణరెడ్డి, సుంకర క్రాంతి కుమార్ , ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు చల్ల ప్రభాకర్ రెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, బికోజి, రామ్మూర్తి, బాలు, గూడూరు చంద్రయ్య, బాలన కృష్ణయ్య, హుస్సేన్, ఆలక సైదిరెడ్డి, సతీష్, దొంతగాని వెంకటేశ్వర్లు, శ్రీను, యాదగిరి ఆర్టిస్ట్ చందు, యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం






**మన ప్రజా ప్రతినిధి//మద్దూరు మార్చి13:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో రవితేజ స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కలెక్టర్ అరుణ జ్యోతి, ప్రిన్సిపాల్ పంకజ, డిఈఓ ఉషారాణి, ఎంఈఓ, బసవేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ అన్వేష్, మరి కొంతమంది ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు రాజు నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఇస్లామియా ధార్మిక ప్రసంగీకులు సిరాజుల్ రెహ్మాన్ శుక్రవారం సత్తుపల్లి కి రాక




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 13:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని స్థానిక జామే మసీదులో ముస్లింలకు ఇస్లాం సందేశాన్ని రంజాన్ పవిత్ర మాసం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి ప్రముఖ తెలుగు ధార్మిక ఇస్లామియా పండితులు సిరాజుల్ రెహమాన్ హాజరుకానున్నారని సత్తుపల్లి పట్టణంలోని స్థానిక జామే మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ కమల్ పాషా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు పవిత్రమైన రంజాన్ మాసం ప్రాముఖ్యతను రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించవలసినటువంటి ఆచార వ్యవహారాలను తెలుగు భాషలో ప్రసంగించి అందరికీ తెలియజేయడానికి ప్రముఖ తెలుగు ఇస్లామియా ప్రసంగీకులు సిరాజుల్ రెహ్మాన్ వస్తున్నారని ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 13:** మెదక్ జిల్లా చేగుంట మండలం వెనుక తండా ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి కనకయ్య ఆధ్వర్యంలో పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉదయం తరగతులు బోధిస్తూ పాఠశాల నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని, ఎం ఈ ఓ గా అనిల్, హెచ్ ఎం గా దినేష్, ఉపాధ్యాయులుగా రాకేష్, వరుణ్, సిద్దు, జయేందర్, అనూష ,లు బాధ్యతలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి కనకయ్యా, జ్యోతి, అమ్మ కమిటీ చైర్మన్ మంజుల సోమలాల్, పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ నిరవధిక నిరసన దీక్షలు



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక):** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజున నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరవధిక నిరసన దీక్షలు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు నందమూరి పున్నయ్య అధ్యక్షతన జరగగా ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు చంద్రయ్య మాదిగలు ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా దప్పు కళామండలి అధ్యక్షులు దోరేపల్లి వెంకటేశ్వర్లు మాదిగ కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ ఉపాధ్యక్షులు వింజమూరు వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ కార్యదర్శి ఇంజమూరు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గాదె నాగరాజు మాదిగ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు దర్శించర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు మిడతపల్లి శ్రీను మాదిగ ప్రధాన కార్యదర్శి రాపోలు అబ్రహం మాదిగ పత్తేపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు వీరబాబు మాదిగ కార్యక్రమాన్ని ప్రారంభించిన వారిలో ఎమ్మార్పీఎస్ టౌన్ సీనియర్ నాయకులు నందిపాటి మట్టయ్య మేడి శేఖర్ ఒగ్గు లింగయ్య బర్రి గల సైదులు తదితరులు దీక్షా శిబిరంలో కూర్చో గా ఇంజమూరి మల్లయ్య మాదిగ మాట్లాడుతూ గౌరవ సర్వోన్నత న్యాయస్థానం ఆగస్టు ఒకటో తారీఖున జడ్జిమెంట్ వెలవరించ గానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీయుత రేవంత్ రెడ్డి నిండు శాసనసభ సాక్షిగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అన్ని రాష్ట్రాల కంటే ముందే మేమే చేస్తామని అప్పటివరకు ఎటువంటి నియామకాలు చేపట్టబోమని ఆనాడు మాట ఇచ్చి ఈనాడు వర్గీకరణకు చట్టబద్ధత కల్పించబోతూ గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ మిగతా ఉద్యోగ నియమకాలు గతంలో డీఎస్సీ నియామకాలు నిర్వహించడం ద్వారా ఎస్సీ లోని మాదిగ తోపాటు మిగతా ఉపకులాలు నష్టపోయే ప్రమాదం ఉందని దీనిని గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద మనసుతో పునరాల చిన చేసి మాదిగల ధర్మమైన పోరాటానికి మద్దతుగా నిలిచి ఒకనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రస్తుత ఏపీ ముఖ్య మంత్రి అయిన గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు వర్గీకరణ 99 లో చేయడం ద్వారా ప్రస్తుతం ఏపీలో చేయడం ద్వారా మాదిగల గుండెల్లో మాదిగల చరిత్రలతో వారి పేరు సరసన మీ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడే సమయాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు

## సర్వే నంబర్ 510 కబ్జా కాదు ముమ్మాటికి చట్టబద్ధ ఆస్తి హక్కు

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:** మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బృందావన్ కాలనీలో నందనవనం పార్కును కబ్జా చేశారాణి ఆరోపణను అవాస్తవంగా తేల్చి చెప్పిన బిఆర్ఎస్ ఫేస్ వన్ అధ్యక్షులు కొండలు ముదిరాజ్ మాట్లాడుతూ గతంలో నేను ఈ యొక్క స్థలాన్ని ఐజాక్ ప్రభాకర్ దగ్గర కొనుగోలు చేశానని 2004 లోనే చట్టపరంగా అన్ని దస్తావేదులు ఉన్నాయి పోలీ ప్రొటెక్షన్ఉన్నాయి ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉన్నది అన్ని ఉన్నాం కా నేను కొన్న స్థలం నేను ఎందుకు కబ్జా చేస్తానని నా యొక్క స్థలం కొరకు నేను ఎంత దూరమైనా వెళ్లి పోరాడుతానని ఈ యొక్క స్థలానికి ఇట్టి పన్నువిద్యుత్ బిల్లు నల్ల బిల్లుతో సహా అన్ని ఉన్నాయని గతంలో కొందరు వ్యక్తులు నామీద కక్ష సాదింపుకై నా స్థలం నాకు కాకుండా చేశారని నేను హై కోర్ట్ ని ఆశ్రయించ గా చట్టపరంగా మా హైకోర్టు అడ్వకేట్ బొమ్మెర రామ్మూర్తి సహాయంతో నేను ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. కావున దయచేసి న్యాయపరంగా నేను కష్టపడి నా ఆస్తిని నేను కాపాడుకుంటున్నాను నేను బహుజనుని కాబట్టే నన్ను ఇంతలా వేధిస్తున్నారని మీడియాతో వాపోయారు. బొమ్మర రామూర్తి హైకోర్టు అడ్వకేట్ మాట్లాడుతూ సెర్వే నెంబర్ 510 గల భూమిని కబ్జా చేశారని ఆరోపిస్తున్న అని అనవరిపై వారిపై దిటుగా చట్టపరంగా అన్ని దస్తావేదులు ఉన్నాయంటూ నిరాధారణ ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా ఎంత దూరమైనా వెళ్తాం అన్ని మా క్లైంట్ దెగర అన్ని రకాలుగా ఆధారాలు ఉన్నాయని తెలియపరిచారు.

## అర్బల్ లైఫ్ న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభించిన అయిత పరంజ్యోతి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 13:** చేగుంట.. నిజాంపేట్ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన అర్బల్ లైఫ్ న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పాల్గొన్నారు. అనంతరం అయిత పరంజ్యోతిని శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో సోమ సత్యనారాయణ, కొలుపుల స్వామి అయిత పురంజ్యోతిని సొసైటీ డైరెక్టర్ రఘురాములు తదితరులు పాల్గొన్నారు

## కాపురంలో జరుగుతున్న జనసేన ఆవిర్భావ సభకు.. జనసేన సీనియర్ నాయకులను సాగనంపిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ వినీత కోట....





**ప్రజా ప్రతినిధి రేణిగుంట మండలం:** జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి వినుత కోట ఆదేశాల మేరకు పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ దినోత్సవంకు 100 మంది వెళుతున్న నాయకులకు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నగరం భాస్కర్ బాబు జెండా ఊపి సాగనంపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, తిలక్, గోవర్ధన్, సతీష్, మునికృష్ణ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 14:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం ల్ ఉన్నటువంటి మేడల్ ప్రభుత్వ పాఠశాల లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భద్ర కాళీ రోడ్డు లైన్స్ ఒనర్ కొండాపూర్ దుర్గ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్ల నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి పరీక్షలు బాగా రాసి పాఠశాల ను జిల్లాలో, మండలో మంచి పేరు తేవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్రకళ, సీనియర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటిన సర్పంచ్ దంపతులు

**ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చెగుంట, మార్చి, 13:** దాతృత్వం చాటి ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయాన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా దాహార్తి అవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్యరాజ్‌ల పెళ్లిరోజు తీపి గుర్తు గా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయ వచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్. రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ సర్వేర్ రవీందర్. శ్రావణ్. రాజేష్. ప్రవీణ్. గాంధీరాజ్. రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చోరీ కి పాల్పడితే కఠిన చర్యలు

**-డీపీ స్క్వాడ్ డీ ఈ స్వామి**



**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:** విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని డీపీ స్క్వాడ్ డి ఈ స్వామి అన్నారు. గురువారం డీపీ స్క్వాడ్ డీ. ఈ స్వామి సూర్యాపేట జిల్లా విజిలెన్స్ అధికారుల సంయుక్తంగా హుజూర్నగర్, గోపాల పురం గ్రామంలలో ఇటుక బట్టిలలో వినియోగించే విద్యుత్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. అనంతరం అది స్వామి మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై నిర్వహకులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ చొరికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది ఉపేందర్, కరెంట్ లైన్ ఇన్స్పెటర్ బ్రహ్మం, ఏల్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా జోరు...పట్టించుకునే వారు లేరు

**రాకెట్ల మాదిరిగా దూసుకెళుతున్న మట్టి టిప్పర్లు**
**నెంబర్ ప్లేట్ లేని టిప్పర్లు...లైసెన్స్ లేని డ్రైవర్లు**
**మామూలు'గా వ్యవహరిస్తున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్, పర్యావరణ శాఖల అధికారులు**







**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:** కోదాడ నియోజక వర్గాలను అధికార పార్టీ ముసుగులో మట్టి మరియు ఇసుక వ్యాపారానికి అడ్డాగా మార్చుకున్నారు. సూర్యాపేట జిల్లాలో రెవిన్యూ పోలీస్ భూగర్భ గనుల శాఖ అధికారుల అండతోనే అర్ధరాత్రి నెంబర్ ప్లేట్లు లేకుండా ప్రభుత్వ పర్మిషన్ తీసుకోకుండా మట్టి తరలించడం జరుగుతుందని బలమైన ఆరోపణలున్నాయి. చిలుకూరు మండలం బేతవోలు నుండి యదేచ్ఛగా భారీ ట్రిప్పర్లలో హుజూర్ నగర్‌లోని మిర్యాల గూడ రోడ్డులో HP పెట్రోల్ బంక్ పక్కన నూతన రైస్ మిల్లుకి ఇప్పటికే వేల సంఖ్యలో టిప్పర్ల మట్టి తోలకాలు జరిగాయి అది సరిపోక ఇంకా కొన్ని వేల టిప్పర్ల మట్టి కోసం మాఫియాకు ఆర్డర్ అందినట్లుగా సమాచారం. అనుమతులు లేకుండా నిబంధనలను విరుద్ధంగా ప్రభుత్వ సీలింగ్, అసైన్డ్, పట్టా భూముల్లో జేసీబీలతో తవ్వి పగలు రాత్రి అనే తేడా లేకుండా ట్రిప్పర్లతో తరలించి యథేచ్ఛగా మట్టిదందా కొనసాగిస్తూ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు. మట్టి,ఇసుక చట్టవిరుద్ధ తవ్వకాల వల్ల గ్రామాల్లో పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని గ్రామాల్లో మంచినీటి కొరత పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని నిపుణులు సూచిస్తున్నా లెక్కచేయక మట్టి, ఇసుక ఇష్టం వచ్చినట్లు తోడేస్తున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని మైనింగ్, రెవెన్యూ, పోలీస్, పర్యావరణ శాఖా అధికారుల పనితీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారు జామున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో లారీని అక్రమంగా మట్టిని తరలించే టిప్పర్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్ కి తీవ్ర గాయాలయ్యాయి. టిప్పర్ డ్రైవర్ ను చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. హుజూర్ నగర్ పట్టణంలో గత కొంతకాలంగా మట్టి మాఫియా ఆగడాలు శ్రుతి మించాయని మీడియా, సోషల్ మీడియాలో కథనాలు వచ్చినా సంబంధిత అధికారుల నుండి ఎలాంటి స్పందన లేక పోవడం గమనార్హం. అయితే జిల్లాలోని రెవిన్యూ, పోలీస్, భూగర్భ గనుల శాఖ అధికారుల అండతోనే మట్టి యధేచ్ఛగా సాగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి మట్టిని తరలించే వాహనాలకు కనీసం నెంబర్ ప్లేట్ లేకపోవడం మట్టి తరలింపుకు పర్మిషన్ లేకపోవడం దీనికి బలం చేకూరుతుంది. ఎక్కువ ట్రిప్పులు వేయాలని వేగంగా వెళుతున్నారని ఆ టిప్పర్ వల్లే ఈ ప్రమాదం జరిగి టిప్పర్ డ్రైవర్ కొండా వర్మకు తీవ్ర గాయాల య్యాయి. హుజూర్నగర్ పోలీసులు అతణ్ని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని సంబంధిత అధికార యంత్రాంగం గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న అక్రమ మట్టి రవాణాపై ఎన్ని ఫిర్యాదులు చేసినా మైనింగ్, రెవెన్యూ, పోలీస్,పర్యావరణ శాఖల అధికార యంత్రాంగం 'మామూలు' గా వ్యవహరిస్తు న్నారని కనీస పర్యవేక్షణ చేసిన పాపాన పోలేదని నియోజకవర్గ ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఎవరు ఏమి చేయలేరు అనే ధీమాతో నిత్యం మూడు పువ్వులు ఆరు కాయలు గా వారి అక్రమ రవాణానుకొనసాగిస్తున్నారు. అక్రమార్కుల దందా రోజు రోజుకీ అమాంతం పెరిగిపోయింది ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువరు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్..రిలే నిరాహార దీక్షలు నాలుగవ



**మనప్రజాప్రతినిది//హుజూర్ నగర్:**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం హుజూర్ నగర్ పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నాలుగు వరోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి పట్టణ అధ్యక్షులు చింతిరాల నాగయ్య మాదిగ. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి. ఇన్చార్జ్ బచ్చులకూరి ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ. వర్గీకరికరణ ఆమోదం అయినంకనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలని మాట్లాడటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలొ ఎం జి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాదిగ. అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడుమీసాల శరత్ మాజీ జెడ్పిటిసి గళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ. సీనియర్ నాయకులు. మంద వెంకటేశ్వర్లు మాదిగ రెడపంగుపంగు. వెంకటేశ్వర్లు మాదిగ. నియోజకవర్గ ఎం జె ఎఫ్ అధ్యక్షుడు బయ్యారపు రవీందర్ మాదిగ. మండల అధ్యక్షుడు మెరుగ. మట్టపల్లి మాదిగ. ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు మాదిగ. కోశాధికారి సోమపంగు రవీంద్ర మాదిగ. యువ నాయకులు. పల్లె క్రాంతి మాదిగ. మేళ్లచెరువు సురేష్ మాదిగ. పాల్గొన్నారు

# ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

మహబూబ్‌నగర్,మార్చి13:

ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరి ంగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫా మ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నా యని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సిం గరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదే శాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వా డ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా,అన్వి రోబోటిక్స్, బృందాలుసహాయక చర్యల్లో పాల్గొంటున్నాయనిటన్నెల్ సహాయక చర్యలు నిరంతరాయంగాకొనసాగుతున్నాయని తెలిపారు.

# ఘనంగా జాగృతి వ్యవస్థపాక అధ్యక్షురాలు డాటర్ అఫ్ ఫైటర్ ఎమ్మెల్సి కవిత జన్మదిన వేడుకలు



**మనప్రజాప్రతినిధి//జానపహాడ్:**స్థానిక పాలకవీడు మండలం జానపహాడ్ దర్గా నందు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సి కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ బిఆర్ యస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ ఆధ్వర్యంలో దర్గా నందు పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాపోలు నవీన్ కుమార్ మాట్లా డుతూ తండ్రి పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదు తండ్రి బాటలో పయనించి రాజకీయాల్లోకి వచ్చింది బతుకమ్మతో తెలంగాణ సంప్రదాయాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది ప్రత్యర్థు ల కుట్రలను చిత్తు చేస్తూ దొంగ కేసులకు తలొగ్గేది లేదు అని ధైర్యంగా చాటి చెప్పి ప్రజలకై తన జీవితాన్ని అంకితం చేసిన డాటర్ అఫ్ ఫైటర్ కల్వకుంట్ల కవితక్క ఆ జానపహాడ్ సైదన్న ఆశీస్సులతో ఇంకొన్నో జన్మదినాలు చేసుకోవాలి అని మాట్లాడారు ఈ కార్యక్రమం లో హరిత సేన ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఇంచార్జి ఇంజమూరి రాజేష్, పాలకవీడు మహిళా అధ్యక్షు రాలు మమత, అంజి యాదవ్, గుర్రాల శ్రీకాంత్, ముస్తాక్, శ్రీను నాయక్, రాజశేఖర్ నాగుల్ మీరా, మేష్ నాయక్, షేక్ బాబు శూన్యంపహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ నాయక్, జన్పహాడ్ దర్గా గ్రామ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, రమేష్ నాయక్, రవి నాయక్ సాయి చరణ్ , సైదులు, కిషోర్, తప్రియ వెంకటేశ్వర్లు వి. కిరణ్ టోనీ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హోలీ శుభాకాంక్షలు

హైదరాబాద్: మార్చి13:హోలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో దినదినాభివృద్ధి సాధిస్తూ, అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు ఆనందోత్సా హాలతో హోలీ వేడుకలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ప్రభుత్వ ంలో ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అందరూ సంతో షంగా పండుగ జరుపుకొని హోలీ ప్రాముఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు. చిన్నా, పెద్ద, ఆడా, మగ తేడాలేకుండా ఉత్సాహంగా జరుపుకొనే హోలీ పండుగలో సహజమైన రంగులనే వాడాలని, రసాయన రంగులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ పక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమాన కరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యే లను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు